- టైమ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా టేలర్ స్విఫ్ట్
- మూడు రాష్ట్రాలకు బీజేపీ కొత్త సీఎంలు!
- 100కు పైగా వెబ్‌సైట్లపై కేంద్రం కొరడా
- ఓబీసీ రిజర్వేషన్లు పెంచే ఆలోచనలేదు: కేంద్రం
- ఫోర్బ్స్ శక్తిమంత మహిళల జాబితాలో నిర్మల

- లోపలి పేజీల్లో..


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


**సిమ్‌కార్డులకు ఇకపై డిజిటల్ వెరిఫికేషన్**

పేపర్ ఆధారిత కేవైసీ వెరిఫికేషన్‌కు స్వస్తి

వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలు › 3




గురువారం THURSDAY 7.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 182 ‖ వెల (Price) రూ.6.50


దశమి

గురువారం, సూర్యోదయం: 6-33, సూర్యాస్తమయం: 5-41. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: దశమి తెల్లవారుజామున 5-07 వరకు. నక్షత్రం: హస్త పూర్తి. వర్జ్యం: పగలు 3-44 నుంచి సాయంత్రం 5-30 వరకు. రాహుకాలం: పగలు 1-30 నుంచి పగలు 2-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-16 నుంచి ఉదయం 11-00 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-42 నుంచి పగలు 3-27 వరకు. అమృతకాలం: రాత్రి 2-17 నుంచి తెల్లవారుజామున 4-03 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






# పోటెత్తిన అభిమానం

- కేసీఆర్ కోసం తరలివచ్చిన సొంతూరు
- బస్సులు కట్టుకొచ్చిన చింతమడక వాసులు
- తమ అభిమాన నేతను చూసి ఉద్వేగం
- ఎర్రవల్లికి బారులుతీరిన అభిమానులు

అధికారం శాశ్వతం కాదు.. అభిమానం ఎక్కడున్నా ఆగదు. కేసీఆర్.. ఈ మూడక్షరాలు తెలంగాణకు కొండంత ధైర్యం. ఆయన రెండ్రోజులు కనబడకపోతే బెంగటిల్లే జనం లక్షల్లో ఉంటారు. ఫలితాల తర్వాత నిరాడంబరంగా ప్రగతిభవన్‌ను వదిలి ఎర్రవల్లి ఇంటికి వెళ్లిపోయారు కేసీఆర్. తండ్రి కానరాక బిడ్డ బెంగటిల్లినట్టు, తల్లికోసం పసిపాప గుక్కపట్టినట్టుగా ఉంది ఆయన సొంతూరు చింతమడక పరిస్థితి. అందుకే గుండెబరువుతో ఊరు ఊరంతా కేసీఆర్ ఇంటికి 9 బస్సుల్లో తరలివచ్చింది. గేట్లు తీయగానే.. గేట్లెత్తిన నదిలా జనం పరుగుతీశారు. కేసీఆర్‌ను కలిసినప్పుడు వారిలో ఉద్వేగం కట్టలు తెంచుకుంది. ప్రియనేతను చూసిన ఆనందమూ, ఆ స్థితిలో చూడటంతో పెల్లుబికిన దుఃఖమూ కలగలిసిన ఉద్విగ్న క్షణాలవి. కండ్లలో కన్నీటి పొర, జోడించిన వందల చేతులు.. చింతమడకకే కాదు, యావత్ తెలంగాణకు ఆయన ఏంచేశారో, ఎంత తపించారో చెప్తున్నాయి. అధికార సౌధం వదిలినా.. అభిమాన ధనం తరగదనడానికి ఇదే నిదర్శనం. › 2

- గ్యాస్ గ్యారెంటీ కోసం..



రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పలు జిల్లాల్లో ప్రజలు గ్యాస్ ఏజెన్సీలకు పరుగులు తీస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు ఆధార్‌కార్డు కేవైసీ ఇచ్చేందుకు ఎగబడుతున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుధవారం ఉదయం నుంచే మహిళలు ఇలా బారులు తీరారు.

# సీఎం.. సగం సగం?

## ముఖ్యమంత్రి పదవిపై కాంగ్రెస్‌లో పీటముడి

## తెరపైకి కర్ణాటక తరహా ఫిఫ్టీ-ఫిఫ్టీ ఫార్ములా?

- ఉత్తమ్ సహా మరో ఇద్దరు సీనియర్ల కినుక?
- పూర్తిస్థాయిలో రేవంత్‌కు ఇచ్చేందుకు ససేమిరా!
- ఎటూ తేల్చలేక గందరగోళంలో పార్టీ పెద్దలు!
- హైదరాబాద్‌కు బయల్దేరనుండగా ఎయిర్‌పోర్ట్ నుంచి రేవంత్‌ను వెనక్కి రప్పించిన అధిష్ఠానం
- మంత్రి పదవుల కోసం పోటీ.. ఢిల్లీకి నేతల క్యూ..

### నేడు సీఎంగా రేవంత్ ప్రమాణం

**ప్రముఖులకు ఆహ్వానం.. ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు**

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్‌రెడ్డిని తెలంగాణ సీఎంగా ఎంపిక చేసినప్పటి నుంచి ఆ పార్టీ సీనియర్లు కినుక వహించారా? అంటే విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. రేవంత్‌కు పూర్తిస్థాయిలో ఐదేండ్ల పాటు సీఎం పదవి ఇచ్చేందుకు సుముఖంగా లేరని › 2వ పేజీలో



**ఇంజినీరింగ్ సీట్లపై పరిమితి ఎత్తివేత**

- వచ్చే ఏడాది నుంచే అమలు
- ఏఐసీటీఈ పరిధిలోకి బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కోర్సులు
- పాలిటెక్నిక్ కాలేజీలకూ అటానమీ హోదా: ఏఐసీటీఈ

› 3



**ఏఎం-పీఎం తేడా తెల్వదు!**

› 3

- పీఎంవోను ఎలా నడుపుతరు?
- రాహుల్‌పై మాజీ రాష్ట్రపతి ప్రణబ్
- గాంధీల రాజకీయ పరిణతి రాహుల్‌కు అబ్బ లేదని వ్యాఖ్యలు
- తన తాజా పుస్తకంలో తండ్రి మాటలను ప్రస్తావించిన శర్మిష్ఠ

**13లోపు పార్లమెంట్‌పై దాడి చేస్తాం** › 3

ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూ వార్నింగ్






# పీవోకే మనదే

## అందుకే అక్కడ 24 సీట్లు రిజర్వ్: అమిత్‌షా

- పార్లమెంటులో హోంమంత్రి ప్రకటన
- నెహ్రూ తప్పిదాలతోనే కశ్మీర్ కష్టాలు
- కాల్పుల విరమణతోపాటు కశ్మీర్ అంశాన్ని యూఎన్‌కు తీసుకెళ్లడం వల్లే..
- చర్చ సందర్భంగా అమిత్‌షా విమర్శలు
- జమ్ముకశ్మీర్ రీఆర్గనైజేషన్, రిజర్వేషన్ల సవరణ బిల్లులకు లోక్‌సభ ఆమోదం
- అసెంబ్లీ సీట్లు 83 నుంచి 90కి పెంపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసిన రెండు పెద్ద తప్పిదాల వల్ల కశ్మీర్ ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా కష్టాలు, బాధలు పడుతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. కశ్మీర్ మొత్తాన్ని మన అధీనంలోకి తీసుకోకుండా కాల్పుల విరమణను ప్రకటించడం, అదేవిధంగా కశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి వద్దకు తీసుకెళ్లడం ఆ రెండు తప్పిదాలని, దీనికి ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని అన్నారు. బుధవారం జమ్ముకశ్మీర్ రీఆర్గనైజేషన్(సవరణ) బిల్లు, జమ్ముకశ్మీర్ రిజర్వేషన్(సవరణ) బిల్లును లోక్‌సభ ఆమోదించింది. అంతకుముందు ఈ రెండు బిల్లులపై సభలో జరిగిన చర్చకు హోంమంత్రి అమిత్‌షా సమాధానం ఇచ్చారు. పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే) భారత్‌లో భాగమేనని ఈ సందర్భంగా ఆయన › 3వ పేజీలో

**కశ్మీర్‌పై బిల్లులకు బీఆర్‌ఎస్ మద్దతు**

- ఎస్సీ వర్గీకరణపై గతంలోనే తీర్మానించి కేంద్రానికి పంపాం
- వడ్డెరలను ఎస్టీలుగా గుర్తించాలి.. లోక్‌సభలో ఎంపీ నామా

› 3



మహబూబాబాద్ జిల్లా బీల్యాతండాలో తడిసిన ధాన్యం నుంచి నీటిని ఎత్తిపోస్తున్న రైతు కుటుంబం

# కల్లాల్లో కన్నీళ్లు

- రైతుపై 'మిగ్‌జాం' పిడుగు.. తడిసిన ధాన్యం
- నేలవాలిన వరి, మిర్చి, మక్కపంట
- ఖమ్మం, కొత్తగూడెంలో 96 వేల ఎకరాల్లో నష్టం
- వరంగల్ జిల్లాలోనూ నేలవాలిన పంటలు

ప్రారంభంలో తమిళనాడులో, తీరం దాటాక ఆంధ్రప్రదేశ్‌లో జల విలయం సృష్టించిన మిగ్‌జాం తుఫాన్.. తెలంగాణ రైతు నెత్తిన నష్టాన్ని కుమ్మరించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో కురిసిన భారీ వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కోతకొచ్చిన వరి, కల్లాల్లోని ధాన్యం నేలపాలైంది. మిర్చి, మక్కపంటకూ నష్టం వాటిల్లింది. › 6


